క్లుప్తంగా

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి

లక్ష్మీపురం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ అని డిమాండ్ చేశారు. కొత్తపేటలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నగర కార్యదర్శి ప్రణీత్, అజయ్, గణేష్, అమీర్, జయంత్, చందు పాల్గొన్నారు.

సీతారామయ్య పాఠశాల విద్యార్థి ప్రతిభ



గుంటూరు ఎడ్యుకేషన్: పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అత్యుత్తమ సాంస్కృతిక నృత్య ప్రదర్శనకు గానూ లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల ప్రథమ బహుమతి అందుకుంది. పాఠశాలకు చెందిన విద్యార్థినుల బృందం దేశభక్తిని చాటుతూ ఇచ్చిన ప్రదర్శనకు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డీఈఓ సీవీ రేణుక చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ ఖుద్దూస్, పాఠశాల కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, గింజుపల్లి వరప్రసాదరావు, నృత్యకారిణి ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

నెహ్రూనగర్: 'డయల్ యువర్ కమిషనర్' సోమవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 0863–2224202 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. అనంతరం ప్రజల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)ను కౌన్సిల్ హాల్‌లో మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని కోరారు.

ఎక్సైజ్ శాఖ డెప్యూటీ కమిషనర్‌కు ప్రతిభా పురస్కారం



నెహ్రూనగర్: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని మంగళగిరిలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ నిశాంత్‌కుమార్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఎక్సైజ్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రతిభ పురస్కారం అందజేశారు. గుంటూరు ఎక్సైజ్ శాఖ డెప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రం అందజేశారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ

లక్ష్మీపురం: భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుజ్జనగుండ్లలోని గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్పెంటర్ యూనియన్ సమావేశం ఆదివారం షేక్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు లందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి 5న కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో జరిగే నిరసనలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర పశ్చిమ కమిటీ కార్యదర్శి షేక్ ఖాసిం వలి, సీఐటీయూ నాయకులు వేమా రెడ్డి ప్రసంగించారు. అనంతరం గుంటూరు నగర కార్పెంటర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా షేక్ జైలా, కార్యదర్శి షేక్ బాషా, గౌరవ అధ్యక్షులు షేక్ సుభాని, సహాయ కార్యదర్శి షేక్ రహంతుల్లా మరియు పంజా కరిముల్లా, ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా, షేక్ జాకీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరటి పాముల ప్రసాద్‌లను ఎన్నికయ్యారు.

భావితరాలు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి



పారిశుద్ధ్య కార్మికురాలికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

నెహ్రూనగర్: భారత రాజ్యాంగ స్ఫూర్తితో గుంటూరు నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి కృషి చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జిన్నాటవర్ సెంటర్, ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. హిమని సెంటర్‌లోని మహాత్మా గాంధీ, లాడ్జ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బాబు రాజేంద్ర ప్రసాద్ చిత్ర పటానికి ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, డెప్యూటి మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు, విభాగాదిపతులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్నామని, ఈ సందర్భంగా రాజ్యాంగ పరిషత్ చైర్మన్ బాబు రాజేంద్ర ప్రసాద్, ముసాయిదా కమిటీ చైర్మన్ బి.ఆర్.అంబేడ్కర్‌ను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డెప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు. సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

గుంటూరు ఎడ్యుకేషన్: పౌరులకు దశ, దిశ చూపించేది రాజ్యాంగమని, భావితరాలు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలని హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ సీహెచ్ నవీన్‌కుమార్, జె.వెంకటేశ్వరరావు, సాంస్కృతిక విభాగ కన్వీనర్ డాక్టర్ బాలశౌరి పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో..

లక్ష్మీపురం: స్థానిక కొత్తపేటలోని సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రావుల అంజిబాబు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ...

41వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో వేడుకలను ఆదివారం గోనె లూథర్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

గుంటూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగం శెట్టి ఈశ్వరరావు, పార్టీ నాయకులు గద్దం పాల్ విజయ్ కుమార్, పాలపటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్కా సునిల్, సుధీర్, జవహర్ బాబు పాల్గొన్నారు.

బాధ్యతలు గుర్తెరిగి నడుచుకోవాలి..

గుంటూరు ఎడ్యుకేషన్: రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు గుర్తెరిగి నడుచుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తపేటలోని శ్రీమేధ లక్ష్మీభవన్ క్యాంపస్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు, కార్యక్రమంలో శ్రీమేధ ప్రిన్సిపాల్ తిరుపతిస్వామి, ఏవ లావణ్య కుమార్ పాల్గొన్నారు.

శ్రీపాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో..

లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల పూర్వ విద్యార్థి, నగర పాలకసంస్థ ఎస్ఈ కొడాలి నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. పాఠశాల కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ యలమంచిలి శివాజీ, ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు, పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, మదమంచి రవీంద్ర, పాటిబండ్ల నరేంద్రనాథ్, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్స్ జంపని పద్మజ, కర్లపూడి స్వాతి, బోధన పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో..

గుంటూరు మెడికల్: గుంటూరు లాల్‌పురం రోడ్డులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నేరళ్ల మాధవరావు, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, పాలపాటి రవికుమార్, రాచుమల్లు భాస్కర్, చరక కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, పద్మనాభం, మంత్రి సుగుణ, వెలగలేటి గంగాధర్, అనుమోలు ఏడు కొండలు గౌడ్, దానబోయిన శివయ్య, వరికూటి వీర సుధాకర్, కంతెటి బ్రహ్మయ్య, ఆవుల రాము, సురేష్ జైన్, సాంబయ్య, దుర్గా ప్రసాద్, కారంశెట్టి రమేష్, మాధవరెడ్డి, స్టాలిన్, సురేష్, రామచంద్రరావు పాల్గొన్నారు.

ల్యాబ్ అండ్ ఎక్స్ రే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ప్రజలు పరిపాలనలో భాగం అవటమే గణతంత్రం అని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు లక్ష్మీపురంలోని ది గుంటూరు జిల్లా ల్యాబ్ – ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో బాలసుధ డయాగ్నస్టిక్స్ యజమాని బాలవాణి, డాక్టర్ నందగోపాల్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి తాడికోరు శ్రీహరి, నగర అధ్యక్షుడు ఎం.వెంకట లక్ష్మణ్, బి.శ్రీనివాస్, ఎస్వీ రమణ, రామకృష్ణారెడ్డి, నేషనల్ ఎక్స్ రే కృష్ణ, అయూబ్, బాబ్జి పాల్గొన్నారు.

గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్‌లో..

నగరంపాలెం: స్థానిక గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ ఆవరణలో అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యర్రా నాగేశ్వరరావు, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, అంజిరెడ్డి, భాను ప్రకాష్, విజయశ్రీ మ్యాచింగ్ సెంటర్ నిర్వాహకులు సాంబశివరావు, శివశంకర్, హనుమంతరావు పాల్గొన్నారు.

ఎస్‌వీఎన్‌కాలనీ పార్కులో...

స్థానిక ఎస్‌వీఎన్‌కాలనీ పార్క్ ఆవరణలో ఎస్‌వీఎన్ కాలనీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ప్రముఖ సీనియర్ వైద్యులు నిమ్మల శేషయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్క్ అధ్యక్షుడు కేఎస్ పార్థసారధి, వేములపల్లి శివరామప్రసాద్, వికాస్ శంకరరావు, డాక్టర్ విశ్వేశ్వరరావు పాల్గొనగా, పేదలకు పండ్లు, దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

పట్టాభిపురం ఉన్నత పాఠశాలలో..

నగరంపాలెం: స్థానిక పట్టాభిపురం ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం)లో వాసవి జాగృతి క్లబ్ గర్తపురి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేయగా, దేశభక్తి గీతాలు, పద్యాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వీజీఐ జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీ, వీఎంసీ వీజీఐ ఆర్యన్ రంగా చంద్రశేఖర్, క్లబ్ అధ్యక్షుడు ఆర్యన్ అద్దేపల్లి రాఘవేంద్రరావు, కార్యదర్శి ఆర్యన్ గొడవర్తి బాలాజీ, కోశాధికారి ఆర్యన్ మాటూరు శ్రీకాంత్ పాల్గొన్నారు.



చిన్నారులకు బహుమతులు

కస్టమ్స్, జీఎస్టీ అప్పీల్స్ కార్యాలయంలో..



లక్ష్మీపురం: కస్టమ్స్, జి.ఎస్.టి. ఉద్యోగులు దేశ భవిష్యత్‌కు దిశ నిర్దేశకులని ఆ శాఖ అప్పీల్స్ అడిషనల్ కమిషనర్ నూతలపాటి సౌమ్య అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులోని కస్టమ్స్, జి.ఎస్.టీ అప్పీల్స్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి కస్టమ్స్, జి.ఎస్.టి. శాఖలే ప్రధాన ఆదాయ వనరులన్నారు. ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూర్చడంలో ఈ శాఖ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్లు మిక్కిలినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవం



కెనడీ నెక్స్‌జెన్ కిడ్స్ స్కూల్లో జెండా ఆవిష్కరణ



కేఎల్‌పీ స్కూల్లో విద్యార్థులతో కృష్ణప్రసాద్

గుంటూరు ఎడ్యుకేషన్: రాజేంద్రనగర్‌లోని కెనడీ నెక్స్‌జెన్ కిడ్స్ స్కూల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులు దేశభక్తిని చాటే గీతాలకు నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య జెండాను ఎగురవేశారు, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీఎల్ హేమలత పాల్గొన్నారు.

- ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆతుకూరి వీరరాఘవ పాల్గొన్నారు.
- జేకేసీ కళాశాలరోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా గుత్తికొండ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు ప్రతిభా ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల కళాపీఠం కార్యదర్శి డాక్టర్ సూర్యదేవర రవికుమార్, ఫౌండేషన్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టి. ధనుంజయ్, కోశాధికారి డాక్టర్ ఓవీ రమణ, పాఠశాల ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏవో కె.వెంకట్రావు పాల్గొన్నారు.
- పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రథమ కరస్పాండెంట్ డాక్టర్ జీవీ కృష్టారావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం, కె.వెంకట నరసింహారావు, కళాశాల కోశాధికారి వి. కృష్టానంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అనితాదేవి, డిగ్రీ ఇన్‌చార్జి భాను మురళి పాల్గొన్నారు.
- అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జరిగిన వేడుకలకు సీఆర్‌పీఎఫ్ విశ్రాంత డీఐజీ వి. పురుషోత్తమరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, వైస్ చైర్మన్ డాక్టర్ ఆర్. రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం పాల్గొన్నారు.
- జేకేసీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఏఎన్‌యూ తెలుగు ప్రాచ్య భాషా విభాగాధిపతి పి.వరప్రసాదమూర్తి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, ప్రిన్సిపాల్ పి.గోపీచంద్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్సార్కే ప్రసాద్ పాల్గొన్నారు.
- జీకేఆర్ హైస్కూల్ పట్టాభిపురం, ఏటీ అగ్రహారం క్యాంపస్‌లలో డైరెక్టర్లు జి.కొండారెడ్డి, జి. జనార్దన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, సుశీల పాల్గొన్నారు.



టీజేపీఎస్ కళాశాలలో మాట్లాడుతున్న అతిథి



జేకేసీ కళాశాలలో జెండా ఆవిష్కరణ



జీకేఆర్ హైస్కూల్లో విద్యార్థులతో జనార్దన్‌రెడ్డి



శ్రీమేధలో జెండా ఎగురవేస్తున్న నందకిషోర్



చిన్నారులతో నాగమల్లేశ్వరరావు, శివాజీ, విష్ణువర్ధన్



హిందూ కళాశాలలో జెండాకు వందనం



ఎస్‌వీఎన్‌కాలనీ పార్కులో..

టీజేపీఎస్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎమ్మెస్కే ప్రసాద్‌ను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థి సంఘ ప్రతినిధులు

గుంటూరు ఎడ్యుకేషన్: పట్టాభిపురంలోని టీజేపీఎస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు పోలిశెట్టి జ్ఞాన్‌దేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కళాశాల మొదటి బ్యాచ్(1971) మొదలు గతేడాది వరకు చదువుకున్న విద్యార్థుల్లో పలువురు హాజరయ్యారు. ఒకనాటి విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని సహచరలను కలుసుకున్న ఆనందంలో మునిగితేలారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలను అందిస్తానని తెలిపారు. గురువుల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థితిలో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి చక్కా అధిపతిరావు, కోశాధికారి కాళంగి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్ది రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శి షబ్బీర్ అహ్మద్, సూర్య ప్రకాష్, కళాశాల కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం, కోశాధికారి వి.కృష్టానంద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి పాల్గొన్నారు.

పదవుల నియామకంలో కోర్ కమిటీదే తుది నిర్ణయం

ఏపీ రెడ్డి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న నరేష్‌కుమార్‌రెడ్డి

కొరిటెపాడు(గుంటూరు): పదవుల నియామకంలో కోర్ కమిటీదే తుది నిర్ణయమని, కోర్ కమిటీకి తెలియకుండా పదవుల నియామకం అయితే వారికి సంఘంలో ఎలాంటి అధికారం ఉండదని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గుంటూరు బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో ఆదివారం ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘానికి సంబంధించి సోషల్ మీడియా(వాట్సప్, ఫేస్‌బుక్ తదితర)లో పోస్టులు పెట్టేటప్పుడు తప్పనిసరిగా కోర్ కమిటీ అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో రెడ్డి భవనాలు, ప్రజాకవి యోగివేమన, స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, రెడ్డి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సంఘం అండగా ఉంటోందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసులు అడ్డుకోవడం కోసం, పేద మధ్యతరగతి రెడ్లకు సహకారం అందించడానికి ఏపీ రెడ్డి సంఘం బాసటగా నిలుస్తుందని వివరించారు. సమావేశంలో ఏపీ రెడ్డి సంఘం సభ్యులు తమ్మినేని గోపాల్‌రెడ్డి, ఎం.సురేంద్రరెడ్డి, డి.ధర్మారెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, డి.వేమ భరత్‌రెడ్డి, ఎస్.వీరారెడ్డి, ఎ.విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరీలు



నగరంపాలెం: స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ కళావేదికపై నిర్వహిస్తోన్న సంగీత సద్గురు త్యాగబ్రహ్మ ఆరాధనా సంగీత మహోత్సవాలు ఆదివారం రెండో రోజుకి చేరాయి. గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ, ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి నిర్వహణలో జరగ్గా, బెజవాడ లక్ష్మీకాంత్ నాదస్వరంతో ప్రారంభించారు. అనంతరం స్థానిక విద్వాంసులు, వాయిద్య కళాకారులు పంచరత్న కృతుల గోష్ఠి గానం చేశారు. వైనా సిస్టర్స్, వైష్ణవి, వాగ్దేవి (హైదరాబాద్) వారి గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరీ శ్రావ్యంగా జరిగింది. శ్రీశ్రీ సిస్టర్స్ శ్రీయ, శ్రీజల(విశాఖపట్నం) గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరి అలరించింది. గాత్ర యుగళ కచేరిలకు వయోలిన్‌పై శ్రీకర్, మృదంగంపై భార్గవ్(హైదరాబాద్) సహకరించారు. ప్రధాన కచేరీలో భాగంగా డాక్టర్ ఓ.రాణి నాగశ్రీ, శైలేశ్వరి(తిరుపతి) శాస్త్రీయ సంగీత కచేరీ వీనుల విందుగా చేపట్టారు. కళారత్న డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, రామరాజు ఫౌండేషన్స్ చైర్మన్ రామరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, మాధవపెద్ది మీనాక్షి, పాటిబండ్ల లలితాదేవి, కార్యదర్శి ఏవీ మంగాదేవి పాల్గొనగా, కళాకారులను, అతిథులను సత్కరించారు.


గుండె జబ్బులపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి

లక్ష్మీపురం: గుండె జబ్బులపై అవగాహన ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నూతక్కి విజయలక్ష్మి అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో గుండె జబ్బులకు సంబంధించి సమస్యలపై ఆరోగ్య సభ ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఊబకాయం రాకుండా చూసుకోవాలని, అలాగని శరీరానికి కావలసిన కొవ్వు పదార్థాలు కూడా అందకుండా పూర్తిగా కంట్రోల్ చేయడం కూడా మంచిది కాదని సూచించారు. గుండె జబ్బుతో బాధపడేవారు రెగ్యులర్‌గా డాక్టర్ చెకప్ చేయించుకోవాలని, నీరు తాగేవిషయంలో కూడా వివిధ ప్రసారమధ్యమాలలో చెప్పే విధంగా కాకుండా మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి డాక్టర్ సలహా మేరకు తాగాలని కోరారు. అనంతరం అవగాహన సభ్యులు అడిగిన గుండె జబ్బులకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేశారు. డాక్టర్ నూతక్కి విజయలక్ష్మి ఘనంగా సత్కరించారు. సభలో టీవీ సాయిరాం, కవయిత్రి అవగాహన సభ్యురాలు పింగళి భాగ్యలక్ష్మి, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర పాల్గొని ప్రసంగించారు.

ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి



పట్నంబజారు: ట్రాక్టర్ ఢీకొనడంతో బాలుడు మృతి చెందిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు.. చౌత్రా సెంటర్‌కు చెందిన సాయిదుర్గారోహిత్ కృష్ణ(15) అతని స్నేహితులు తరుణ్ మరో ఇద్దరు కలిసి ఒకే ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. నల్లపాడు రోడ్డులోని సుభాని హోటల్ సమీపంలోకి చేరుకునేసరికి ట్రాక్టర్‌ను వెనక నుంచి ఢీకొట్టారు. దీనితో సాయి దుర్గా రోహిత్ కృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా, తరుణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయ్యాడు. ట్రాక్టర్‌కి సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జరిగినప్పటికీ పోలీసులు సరిగా స్పందించకపోవడంతో ట్రాక్టర్ ఆచూకీ తెలియరాలేదని తెలుస్తోంది. అయితే పోలీసులు కథనం ప్రకారం బాలుడు వెళ్లి ట్రాక్టర్ నీ గుద్దుకున్నాడని చెబుతున్నారు. అక్కడ స్థానికులు మాత్రం ట్రాక్టర్ గుద్ది వెళ్లిపోయిందనే వాదనలు వినవస్తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.